నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

గురువారం 26 అక్టోబర్ 2023 | THURSDAY, OCTOBER 26, 2023 | NIZAMABAD | పేజీలు : 12 PAGES


**పేద కుటుంబాలకు** పెద్దకొడుకుగా సీఎం కేసీఆర్ కొండంత 'ఆసరా'గా నిలిచారు. ప్రతి నెలా ఠంచన్‌గా పింఛన్లు ఇస్తున్న ముఖ్యమంత్రి.. లబ్ధిదారులకు మరో హామీ ఇచ్చారు. మూడోసారి అధికారంలోకి రాగానే రూ.3 వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించారు. సామాజిక బాధ్యతగా బీఆర్ఎస్ సర్కారు తొలిసారి అధికారంలోకి రాగానే పింఛన్లను రెట్టింపు చేసింది. ఐదేండ్లలో ఏకంగా ఐదింతలు పెంచింది. కాంగ్రెస్ పాలనలో రూ.200 ఉన్న పింఛన్‌ను వెయ్యి చేసి అభాగ్యులకు అండగా నిలిచింది. ఆ తర్వాత రెండోసారి అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్.. ఎన్నికల వేళ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఎవరూ అడగకుండానే పింఛన్ మొత్తాన్ని రూ.2 వేలకు పెంచారు. ఇక, మూడోసారి అధికారం చేపట్టగానే రూ.3వేలు చేస్తామని, దశల వారీగా పెంచుతూ రూ.5 వేలు చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ తాజా మ్యానిఫెస్టోలో చేర్చిన ఈ అంశం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. పెద్ద కొడుకు లెక్క ఆదుకుంటున్న కేసీఆర్‌పై ప్రశంసల జల్లు కురుస్తున్నది.

– కమ్మర్‌పల్లి, అక్టోబర్ 25

మధ్య పేజీల్లో



నిజామాబాద్ జిల్లాలో సామాజిక పింఛన్లు

నెలనెలా వచ్చిస్తున్న మొత్తం
52.70 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య
2,51,910

కామారెడ్డి జిల్లాలో సామాజిక పింఛన్లు

నెలనెలా వచ్చిస్తున్న మొత్తం
32.84 కోట్లు
లబ్ధిదారుల సంఖ్య
1,53,879

# మరింత ఆసరా..



## పదేండ్లలో పదింతలు పెరిగిన పింఛన్లు



- రూ.200 నుంచి రూ.2 వేలు చేసిన కేసీఆర్
- మళ్లీ అధికారంలోకి రాగానే రూ.3వేలకు పెంపు
- మ్యానిఫెస్టోలో బీఆర్ఎస్ ప్రకటన
- దశల వారీగా పెంచుతూ రూ.5 వేలు చేస్తామని హామీ
- ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

## కేసీఆర్ పాలనలో తెలంగాణ సుభిక్షం

- బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం
- బీజేపీ, కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితిలో లేరు
- బోధన్‌లో షకీల్‌దే విజయం
- విలేకరుల సమావేశంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి



నవీపేట మండల బీఆర్ఎస్ నాయకులతో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

వివరాలు 8 లో...

## కాంగ్రెస్, బీజేపీ అభివృద్ధికి నిరోధకాలు

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, మైనారిటీ యువకులు

వివరాలు 8 లో



పార్టీలో చేరుతున్న వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

## కండ్ల ముందే అభివృద్ధి



ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాను సన్మానిస్తున్న వంజరి కులస్తులు

- సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదు
- మరింత అభివృద్ధి కోసం మరోసారి ఆశీర్వదించండి..
- వంజరి కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

-వివరాలు 8 లో...

## అభివృద్ధిని చూసి ఓటేయండి

వివరాలు IV లో

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ హయాంలో ఎంతో అభివృద్ధి
- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

